మినీకథ

కంప్లెయింటు ఇవ్వకండి

మొగల్ సరాయి రైల్వే జంక్షన్‌లో అజాగ్రత్త కూడదు. ప్రయాణీకులెందరో దొంగల చేతుల్లో నష్టపోతూ వుంటారు. నేను తరుచూ ఢిల్లీ-హౌరాల మధ్య ప్రయాణం చేస్తూవుంటాను. రెండు పర్యాయాలు వెప్పులు పోగొట్టుకున్నాను గాని డబ్బు, సూట్‌కేసులు తదితర విలువైన వస్తువులు పోగొట్టుకోలేదు ఇంతవరకు. అలా సామాన్లు పోగొట్టుకున్న ప్రయాణీకులనెందర్నో చూసాను లోగడ. కాని ఇప్పుడు వ్రాస్తున్న విషయం ప్రయాణాలు చేసేవారు తమ వస్తువులు పోగొట్టుకున్నట్లైతే పోలీసులకు మాత్రం రిపోర్టు ఇవ్వద్దని ఒక మనవి ఒక విన్నపం.

క్రిందటి నెలలో నాతో ప్రయాణం చేసే ఒక బెంగాలీ కుటుంబము మొగల్ సరాయి జంక్షన్ దాటిన తర్వాత తమ సూట్‌కేసు, ఒక లేడీస్ వానిటీ బ్యాగ్ పోగొట్టుకున్నామని తోటి ప్రయాణీకులకు చెప్పుకొని వాపోవుచున్నారు. తోటి ప్రయాణీకులు తమకు తోచిన విధంగా వారికి సంహారిస్తున్నారు. ఆ తర్వాత అలహాబాద్ జంక్షన్ వచ్చిన తర్వాత ఇద్దరు సహ ప్రయాణీకులు సామాన్లు పోగొట్టుకున్నతన్ని రైల్వే పోలీసు అవుట్ పోస్టుకి తీసుకెళ్ళి రిపోర్టు వ్రాయించారు.' అదీ వాళ్ళు చేసిన పిసం!

ఇద్దరు రైల్వే కా స్టేబుల్సు కంపార్టుమెంటులోనికి వచ్చి ఎంక్వయిరీ చెయ్యడం మొదలెట్టారు. అటు ప్రక్కన ఇటు ప్రక్కన వున్న తోటి ప్రయాణీకుల్ని, సామాన్లు పోగొట్టుకున్న కుటుంబ సభ్యుల్ని వారందర్ని



తమ తమ పెట్టే బేడ తీసుకొని బండి దిగి పొమ్మని ఆర్డరు జారీ చేసారు. 'అయ్యో కర్మ బండి దిగడమెందుకండి' అని మొరబెట్టుకున్నారు. పోలీసు జవాన్లు పట్టిన పట్టు విడవడంలేదు.

'వాళ్ళు దిగితే బండి వెళ్ళిపోతుంది గదా వారిబ్బంది పాలవుతారు' అని నేనంటే.

'అనవసరంగా జోక్యం చేసుకోక, నిన్నూ దించేయ వలసొస్తుంది' అని నన్ను దబాయించారు.

కంప్లెయింటు వ్రాతమూలకంగా ఇవ్వాలట! ప్రక్కనున్న తోటి ప్రయాణీకులు వీరు సామాన్లు పోగొట్టుకున్న మాట వాస్తవమేనని స్టేట్‌మెంట్లు ఇవ్వాలట!! అందుకే వారు ప్రయాణం మానుకొని పోలీసు స్టేషన్‌కి స్టేట్‌మెంట్సు ఇవ్వడానికి వెళ్లాలట.

'మేము కేసు నడపదలచుకోలేదు- మేము దిగిరాము' అని వారంటే, 'అలా జరగడానికి వీలు లేదు' అని మొండిపట్టు పట్టారు. పోలీసులకు దొంగతనం జరిగిం దని ఫిర్యాదు చేసి మళ్ళీ ఉపసంహరించుకునే అవకాశం లేదంట రూల్సు ప్రకారం. పోయిన సొమ్ము ఎలాగూ పోయింది. ఇప్పుడు పెద్ద చిక్కొచ్చి పడింది వారికి.

'బాబూ టికట్ మాస్టరుగారూ! మీరైనా నచ్చచెప్పండి పోలీసువారికి అని ప్రాధేయపడి ఆ రైల్వే ఉద్యోగి ఇచ్చిన సంహా ప్రకారం చేసి తమ ప్రయాణాన్ని కొనసాగించారు. ఇంతకీ ఆ కిటుకేమిటంటే, సామాన్లు పోగొట్టుకున్న వ్యక్తి ఒక వంద రూపాయిలు, సాక్ష్యం చెప్పబోయిన ఇద్దరు చెరో 50 రూపాయిలు పోలీసులకు ముడుపు చెల్లించారు. ఎందుకయ్యా అలా చేసారు మీరని అడిగితే, 'ఎందుకొచ్చిన బాధండీ! బండి దిగి మరో బండి ఎక్కడమంటే మళ్ళీ తేలిగ్గా దొరకద్దూ! రిజర్వేషన్ గొడవ దాని తర్వాత కేసు విషయంలో ఊరుగాని ఊరు తరచూ రావడం పోవడం వృధా ఖర్చులు, లేనిపోని హైరానా' అని ఏకధాటిగా ఏకరువు పెట్టారు.

— కె.ఎ. నారాయణ

శ్రీ వెంకటేశ్వర
స్కూల్ ఆఫ్ నర్సింగ్
(Recognised by the Government of A.P.)
షుగర్ ఫ్యాక్టరీ ఎంప్లాయీస్ కాలనీ
75, దొడ్డిపల్లె, చిత్తూరు (A.P.)

శ్రీ వెంకటేశ్వర స్కూల్ ఆఫ్ నర్సింగ్ (Staff Nurse Training Course) $3\frac{1}{2}$ సంవత్సరముల జనరల్ నర్సింగ్ మరియు మిడ్ వైఫరీ కోర్సు నందు చేరగోరు అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. విద్యార్హత (S.S.C.) పాస్. విద్యార్థినులకు ప్రాధాన్యత ఇవ్వబడును. వయోపరిమితి 17 నుండి 35 సం. లోపు. హాస్టలు వసతి కలదు. అన్ని వర్గముల విద్యార్థినులకు స్టయిఫండ్ ఇవ్వబడును. పూర్తిచేసిన దరఖాస్తు ఫారములు స్వీకరించుటకు ఆఖరు తేదీ 30-10-86. అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు పై అడ్రసుకు రు. 10.00 M.O. లేదా పోస్టల్ ఆర్డర్ పంపి పొందవచ్చును.

Dr. R. వెంకటస్వామి — కరస్పాండెంట్
A.K.నటరాజన్ — ప్రిన్సిపాల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే గుర్తింపబడిన మా ఇతర సంస్థలు:-

1. శ్రీ శ్రీనివాసా A.N.M./M.P.H.W. ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, చిత్తూరు
2. శ్రీ శ్రీనివాసా A.N.M./M.P.H.W. ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, మదనపల్లె

S.B.Ads. TPT

నవజ్యోతి నవ నవలావళి!
విజయ దశమి శుభాకాంక్షలతో
సూర్యదేవర రామ్మోహనరావు
ఓయిర్ (డైరెక్ట్ నవల) .....రు.20/-
చాగంటి సోమయాజులు భినమాగా రూపొందిన నవల)
చల్లా సుబ్రహ్మణ్యం (ఉదయం డైలీ సీరియల్)
ఓ అమ్మాయి కథ .....రు.25/-
లల్లాదేవి (ఆదివారం సీరియల్)
అర్థమానవులు .....రు.18/-
యామినీ సరస్వతి (ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం)
మౌన విపంచి .....రు.20/-
ఆరె. పద్మజా చౌదరి
ఏ దారిలో నీ మోక్షం .....రు.20/-
—మీ దగ్గరి బుక్ స్టాల్స్‌లో కొనండి. లేదంటే నేరుగా కోరిన పుస్తకాల మొత్తం M.O చేస్తే వ్రాయండి.
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏటూరు రోడ్, విజయవాడ-520002
Ph: 74005
Bachi